


# రఫ్లర్ ఫూట్

ఈ టుటోరియల్ లో మీరు ఉషా జానోమ్ రఫ్లర్ ఫూట్ ని ఉపయోగించి రఫుల్స్ లేదా వివిధరకాల ప్లీట్స్ ని ఎంత సులభంగా కుట్టవచ్చో తెలుసుకుంటారు.



మీ బట్టలకు అందమైన యాక్సెంట్ ని ఎంతో సులభంగా జోడించడానికి లేదా మీ ఇంటి అలంకార వస్తువులకు ఫెమినైన్ టచ్ ని కూడా ఇవ్వటానికి ఈ ఫూట్ పూర్తిగా ఎంతో సులభమైన పద్ధతి.


ఈ పాఠం నేర్చుకోవటానికి మీకు కావాల్సినవి – ఉషా జానోమ్ రఫ్లర్ ఫూట్, నాలుగు ముక్కల ఐదు అంగుళాల వెడల్పు, 15 అంగుళాల పొడవు ఉన్న వేర్వేరు రంగుల బట్టలు, ఒక జత కత్తెరలు.



ఇదే ఆ రఫ్లర్ ఫూట్. ఇది చూడ్డానికి పెద్దగా, కష్టతరమైనదిగా కనిపించవచ్చు, కానీ ఉపయోగించానికి చాలా సులువైనది, కాబట్టి భయపడకండి.



ఇక్కడున్నదే రాచెట్ గేర్ ఫీడ్ ప్లేట్ – ఇక్కడ నెంబర్స్ తో ఉన్న స్లాట్స్ ఉన్నాయి – ఇదే మీకు కావాల్సిన రఫుల్స్ ఎంత దూరంగా ఉండాలి లేదా ఎంత దగ్గరగా ఉండాలి అన్నది మీరు కంట్రోల్ చేయటానికి వీలు కల్పిస్తుంది. మొదటి స్లాట్ 1 అని మార్క్ చేసి ఉంది అంటే ప్రతి కుట్టు తర్వాత రఫుల్ వస్తుంది, ఇక 6 అని మార్క్ చేసి ఉన్న స్లాట్, అంటే ప్రతి ఆరు కుట్ల తర్వాత రఫుల్ వస్తుంది, ఆ తర్వాత స్లాట్ కి 12 ఉంది, అంటే ప్రతి 12 కుట్లకి ఒక రఫుల్ వస్తుందన్నమాట. దీనికి ఎడమవైపు స్టార్ మార్క్ ఉన్న స్లాట్ ఉంది, అది నేరుగా కుట్టటానికి, మీరు ఖాళీ ఇచ్చే రఫుల్స్ ని కుట్టాలి.



ఇక్కడున్న ఈ నల్లని స్క్రూనే రఫ్లింగ్ డెప్త్ స్క్రూ. అది ప్లీట్స్ డెప్త్ సరిచేసుకునే వీలు కల్పిస్తుంది. ఒకటి చాలా చిన్న ప్లీట్స్ కి, డీపర్ ప్లీట్స్ కైతే 4, 6 మరియు 8 అంటూ పెంచుకోవాలి.

సాధారణ ప్రెస్సర్ ఫూట్ ని తొలగించి, రఫ్లర్ ఫూట్ ని జోడించాలి. అలా చేసేటప్పుడు ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా బ్లాక్ ప్లాస్టిక్ ఆర్మ్ నీడిల్ స్క్రూ పైనుంచి వెళ్తుంది. ఈ మొదటి స్లాట్ ని ఉపయోగించి ప్రతి కుట్టుకి రఫుల్స్ తో మొదలుపెడదాం.





మీ మెషిన్ ని సెట్ చేసి – త్రెడ్ టెన్షన్ డయల్ ని 4 కి తిప్పండి, స్ట్రయిట్ స్టిచెస్ కోసం మీ పాటర్న్ సెలక్టర్ డయల్ లో ఏ ని ఎంపిక చేసుకోండి, స్టిచ్ లెంగ్త్ ని రెండున్నరకి సెట్ చేసుకోండి.






మొదటి గుడ్డముక్కని ఈవిధంగా రఫుల్ ఫూట్ స్లిట్ లోనికి పోనిచ్చి కుట్టటం మొదలుపెట్టాలి. తరువాత, రాచెట్ గేర్ ఫీడ్ ప్లేట్ ని మూవ్ చేసి 6 కుట్ల స్లాట్ ని ప్రయత్నిద్దాం. ఇప్పుడు మరొక గుడ్డముక్కని మీరు రఫుల్ ఫూట్ స్లిట్ లోనికి పోనిచ్చి, ప్రతి ఆరు కుట్ల తర్వాత రఫుల్ వచ్చేలా కుట్టండి. ఇప్పుడు 12 నెంబర్ స్లాట్ పెట్టుకోండి, మూడవ గుడ్డముక్కని పెట్టి కుట్టటం మొదలుపెట్టండి.



ఇప్పుడు ఆ గుడ్డముక్కలు అన్నిటినీ ఒకదాని కింది మరొకదాన్ని అడ్డంగా పెట్టండి, స్లాట్ 1 మీద కుట్టిన ముక్కకి వచ్చిన రఫుల్స్ ఒకదానికొకటి బాగా దగ్గరగా ఉండటాన్ని మీరు చూడొచ్చు, అలాగే 6 కుట్ల స్లాట్ మీద కుట్టిన దానికి ఆరు కుట్ల తర్వాత రఫుల్స్ వచ్చాయి, ఇక 12 నెంబర్ స్లాట్ మీద కుట్టిన ముక్కకైతే 12 కుట్ల తర్వాత ప్లీట్స్ ఉండటాన్ని మీరు చూడొచ్చు.





ఇప్పుడు మనం ఫ్యాబ్రిక్ ప్లీట్స్ మీద డెప్త్ స్క్రూ ప్రభావాన్ని చూడొచ్చు ఇందుకు మనకి ప్రాక్టీస్ కోసం ఒక క్లాత్ ముక్క కావాలి.


మీ మెషిన్ ని సెట్ చేసుకోండి: ప్రతి కుట్టు తర్వాత రఫుల్ రావటానికి రాచెట్ గేర్ ని ని స్లాట్ వన్ కి మార్చుకోవాలి. రఫ్లింగ్ డెప్త్ స్క్రూ ని 8 కి మార్చుకోండి.

గుడ్డముక్కని పోనిచ్చి ఈ సెట్టింగ్ లో సుమారు ఐదు అంగుళాల రఫుల్డ్ కుట్లు వచ్చేంత వరకు కుట్టండి. తరువాత రఫులింగ్ డెప్త్ స్క్రూ ని జరిపి డెప్త్ ని 6 కి మార్చండి. ప్రెషర్ ఫూట్ ని పైకెత్తి మీరు ఇప్పుడు కుట్టిన మూడు నాలుగు అంగుళాల రఫుల్స్ గుడ్డముక్కని అందులోకి పోనివ్వండి. ఆ తర్వాత ఈ డెప్త్ తో ఇంకో ఐదు అంగుళాల రఫుల్స్ ని కుట్టండి.



ఇప్పుడు డెప్త్ ని నాలుగు కి తగ్గించి, ఇంకో ఐదు అంగుళాల రఫుల్స్ కుట్టటానికి ముందు కొంచెం ఫ్యాబ్రిక్ ని వదిలే ఇదే విధానాన్ని కొనసాగించండి.చివరి స్టెప్ కొరకు – డెప్త్ ని ఒకటికి తగ్గించి కుట్టండి. ఇప్పుడు గుడ్డముక్కని మెషిన్ నుండి తీసి పక్కన పెట్టండి. రఫుల్ డెప్త్ స్క్రూ యొక్క ఎఫెక్ట్ ని చూడండి. నెంబర్ వన్ తో కుట్టిన రఫుల్స్ చాలా తక్కువగా లాగినట్టుగా ఉంటే, నెంబర్ 8 తో కుట్టినవి బట్ట మీద చాలా ఉన్నాయి.మీరు ప్రాక్టీస్ చేసే కొద్దీ రకరకాల ప్రాజెక్ట్స్ కి మీకు ఎంత ఫ్యాబ్రిక్ అవసరమవుతుందో మీరు కూడా తెలుసుకుంటారు. ఇప్పటి వరకు మీరు రకరకాల డెప్త్స్ ఎఫెక్ట్స్ చూసారు, ఇప్పుడు చాలా విషయాల కోసం ఉపయోగించగల మరొక ఆసక్తికరమైన అంశాన్ని చూద్దాం. ఇది ఒకేసారి రఫుల్స్  ని క్రియేట్ చేస్తూ ఫ్యాబ్రిక్ కి ఎటాచ్ చేయటం గురించి. ఇది చాలా బాగుంటుంది, ఇది మీరు రెండుసార్లు కుట్టే ఇబ్బందిని, అలైన్ చేసే బాధని తగ్గిస్తుంది.





ఇందుకు మీకు ఆరు అంగుళాల పొడవు, ఎనిమిది అంగుళాల వెడల్పు ఉన్న ఒక ఫ్యాబ్రిక్ పీస్, బేస్ ఫ్యాబ్రిక్ కంటే కొంచెం పొడవుంటే ఇంకో ముక్క అవసరం. ఇక్కడ చూడండి, మనం రఫుల్స్ క్రియేట్ చేస్తూనే ఒక ఫ్యాబ్రిక్ పీస్ తో మరొక ఫ్యాబ్రిక్ పీస్ ని ఎలా కలిపి కుడుతున్నామో. రఫుల్ రాచెట్ గేర్ ని 6 లో సెట్ చేయండి, డెప్త్ ని 8 కి పెంచండి. మీరు కుట్టుని, డెప్త్ ని మీరు కోరుకున్నట్టుగా ఎంపిక చేసుకోవచ్చు.6 X 8 ఫ్యాబ్రిక్ పీస్ ని ప్రెసర్ ఫూట్ కింద పెట్టండి. ఆ తర్వాత ఫ్యాబ్రిక్ ముక్కని ఇన్సర్ట్ చేయండి, అది ఈ వీడియోలో చూపించినట్టుగా రఫుల్ ఫూట్ స్లిట్ లో రఫుల్ చేసి ఎటాచ్ చేసి ఉండాలి. రెండు ముక్కలని పెట్టి కుట్టటం మొదలుపెట్టిన తర్వాత – రెండు ముక్కలు కలిసి గట్టిగా ఒకే సమయంలో సమానంగా రఫుల్స్ ఎలా వస్తున్నాయో చూడండి.







మిగిలిన దారాన్ని, మిగిలిన ఫ్యాబ్రిక్ ని ట్రిమ్ చేసుకోవాలి. ఇదిగో ఈ విధంగా వస్తుంది – ఫ్యాబ్రిక్ ముక్క ప్రతి ఆరు కుట్ల తర్వాత రఫుల్స్ తో అటాచ్ అయ్యి ఉంది.

రఫుల్స్ ని సృజనాత్మకంగా ఎప్పుడైనా ఎక్కడైనా క్రియేట్ చేయవచ్చు. మీ డ్రెస్ మరియు యాక్సెసరీస్ ని అలంకరించటానికి రఫుల్స్ మరియు ప్లీట్స్ ని ఉపయోగించవచ్చు. అవి అవసరమైన చోట అందాన్ని, శైలి, స్టైల్ ని జోడిస్తాయి. ఈ హెయిర్ బ్యాండ్లో ఉన్నట్లుగా అందమైన డిజైన్స్ ని తయారుచేయటానికి డెప్త్  మరియు టక్ లెంగ్త్స్ తో ప్రయోగాలు చేయండి. దీనికి మనం రఫుల్స్ కుట్టాం. సాధన చేయండి, కుట్టి చూడండి.  మీరు కోరుకున్నట్టుగా ఇది దేన్నైనా ఎంత నాటకీయకంగా మార్చేయగలదో చూడండి.